రిపోర్టర్లు కావలెను
పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలు పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను
అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం
EDITOR: G.BUCHI REDDY
8125972476

quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 158 | సోమవారం | 02-03- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8 |
|---|---|---|---|---|---|---|
| MALKAJGIRI | Volume: 3 | Issue: 158 | Monday | 02-03- 2026 | Price: ₹3/- | Pages: 8 |

క్విక్ టుడే దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి..
8125972476

# ఖమేనీ హతం

## ఇరాన్ సుప్రీం లీడర్ మట్టుబెట్టిన ఇజ్రాయెల్



### ఆయనతోపాటు కుటుంబ సభ్యులు మృతి

**దుబాయ్, మార్చి1:**
ఇరాన్ సుప్రీం నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీని ఖతం చేసాయి అమెరికా–ఇజ్రాయెల్ బలగాలు. ఖమేనీ మరణాన్ని ఇరాన్ ప్రభుత్వ అధికార మీడియా ప్రకటించింది. ఆయనతోపాటు కుటుంబ సభ్యులు మొత్తం మృతి చెందినట్లు ధృవీకరించింది. ఇజ్రాయెల్‌తో కలిసి నిర్వహించిన అధునాతన వైమానిక దాడిలో, టెహ్రాన్‌లోని ఖమేనీ కార్యాలయం, రహస్య ప్రదేశాలు నేలమట్టం చేయబడ్డాయి. నివేదికల ప్రకారం, ఈ దాడిలో ఖమేనీతో పాటు ఇరాన్ రక్షణ మంత్రి, రివల్యూషనరీ గార్డ్ యొక్క అగ్ర కమాండర్లు మరణించారు. ఖమేనీ కుటుంబ సభ్యులు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఖమేనీ మృతదేహం కనుగొనబడినట్లు ఫోటోగ్రాఫిక్ ఆధారాలను ట్రంప్, నెతన్యాహుకు సమర్పించినట్లు ఇజ్రాయెల్ మీడియా నివేదించింది. చరిత్రలో అత్యంత చెత్త నియంతలలో ఒకరు మట్టిలో కలిసిపోయారనీ, ఇరాన్ ప్రజలకు స్వేచ్ఛ కోసం ఇది గొప్ప అవకాశం అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇరాన్ మీడియా మొదట దీనిని ఖండించింది, కానీ తరువాత దానిని ధృవీకరించింది. 1989 నుండి ఇరాన్‌కు నాయకత్వం వహించిన

మిగతా 2లో




# విండీస్‌పై విరుచుకుపడిన సంజూ శాంసన్

### 5వికెట్ల తేడాతో టీమిండియా విజయం

### గురువారం ఇంగ్లాండ్‌తో భారత్ సెమీస్

**కోల్‌కతా, మార్చి1:**
టీ20 వరల్డ్ కప్ 2026 టోర్నీలో భారత జట్టు సెమీస్‌కి దూసుకెళ్లింది. వెస్టిండీస్‌తో తప్పక గెలవాల్సిన ఆఖరి సూపర్ 8 మ్యాచ్‌లో సంజూ శాంసన్ సూపర్ ఇన్నింగ్స్

మిగతా 2లో

## ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా అరాఫీ



**దుబాయ్, మార్చి1:**
మధ్యప్రాచ్యంలో మునుపెన్నడూ లేని విధంగా పెను మార్పులు సంభవిస్తున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణవార్త ప్రపంచాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. ఈ క్లిష్ట సమయంలో దేశ పగ్గాలను చేపట్టేందుకు షియా సీనియర్ మతాధికారి అయతుల్లా అలిరెజా అరాఫీ రంగంలోకి దిగారు. తాత్కాలిక సుప్రీం లీడర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించినట్లు ఆ దేశ అధికారిక వర్గాలు

మిగతా 2లో

## డీఎంకేకు అధికారం

# పీడకలే

### తమిళనాడు ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయం ఖాయం

### మదురై ఎన్‌డీఏ ర్యాలీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**మదురై, మార్చి1:**
తమిళనాడులో ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార డీఎంకేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. తిరిగి అధికారంలోకి వస్తామని చెబుతున్న



డీఎంకేకు అది పీడకలగానే మిగిలిపోతుందని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికలు రాష్ట్రానికి కీలక టర్నింగ్ పాయింట్‌గా మారుతుందని అభిప్రాయపడ్డారు. మదురైలో నిర్వహించిన

మిగతా 2లో

# డీఎంకేకు అధికారం పీడకలే



ఎన్‌డీఏ ర్యాలీలో ఆయన ప్రసంగించారు. తమిళనాడులోని మహిళలు కష్టాల్లో చిక్కుకుపోయారు. రాష్ట్రంలో రోజురోజుకూ క్రైమ్ పెరిగిపోతుంది. ఆల్కహాల్, డ్రగ్ మాఫియాతో తమ కుటుంబాలు నాశనం అవ్వడాన్ని వారుక ల్లారా చూస్తున్నారు. అమ్మ జయలలిత పాలనలో ఎంత మెరుగ్గా జీవించామో అని వారు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారు. అయితే, ప్రతీ ఒక్క తమిళ తల్లి, సోదరి, కూతురుకి ఒక మాట ఇస్తున్నాను. ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటగా రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌పై దృష్టి పెడతాం. డ్రగ్ మాఫియా, క్రిమినల్స్‌ను జైలులో వేస్తాం. మహిళల అభివృద్ధికి, సాధికారతకు ఎన్‌డీఏ ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది." అని మోదీ అన్నారు. "రామేశ్వరానికి ఉన్న పాత పంబాన్ బ్రిడ్జ్‌కు దాదాపు వందేళ్లు పూర్తయ్యాయి. ఇంత కాలం తర్వాత దానిని మార్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. కానీ డీఎంకే, కాంగ్రెస్ కూటమి 2004 నుంచి 2014 వరకు పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేసింది? రైళ్లు చాలా నిధానంగా వెళ్లాల్సి వచ్చేది. ఇంకా ప్రభుత్వ ఫైళ్లు కూడా దానికంటే మెల్లగా కదిలేవి. కానీ మా ప్రభుత్వం ఆధునిక పాంబన్ బ్రిడ్జ్‌కు అనుమతులు ఇచ్చాం. గతేడాది దానిని ప్రారంభించే అదృష్టం నాకు దక్కింది. మా పనితీరులో వేగాన్ని ప్రదర్శించాం. అందుకే ఇప్పుడు రైళ్లు కూడా వేగంగా పరిగెడుతున్నాయి. 2009 నుంచి 2014 మధ్య డీఎంకే, కాంగ్రెస్ పాలనలో తమిళనాడుకు రూ. 880 కోట్లు కేటాయించారు. ఒక్క 2026-27 ఆర్థిక సంవత్సరంలోనే రూ. 7,600 కోట్లు కేటాయించాం. ఇది దాదాపు ఎనిమిది రెట్లు ఎక్కువ." అని ప్రధాని మోదీ అన్నారు. తమిళనాడులో





తిరిగి అధికారంలోకి వస్తామని కొందరు కలలు కంటున్నారు. కానీ ఎన్‌డీఏ ర్యాలీని చూస్తే వారి కలలు పీడకలలగానే మిగిలిపోతాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలు తమిళనాడుకు టర్నింగ్ పాయింట్. డీఎంకేను ఇంటికి పంపాలని ఇప్పటికే ప్రజలు నిశ్చయించుకున్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వంతోనే మార్పు సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది ఎన్‌డీఏ ప్రభుత్వమే. 25ఏళ్ల తర్వాత 2021లో పూర్తి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. కానీ వారు సరైన సుపరిపాలనను అందించలేదు. మొత్తం రాష్ట్రాన్ని లూటీ చేశారు. వారసత్వ రాజకీయాల గురించి ఆలోచిస్తూ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదు. మదురైను ప్రేమించిన ఎంజీఆర్‌తో ఇక్కడి ప్రజలు అండగా నిలిచారు. అందుకే డీఎంకేకు మదురై అంటే ఇష్టం లేదు. ఇంకా మదురైకు మాఫియా తరహా రాజకీయాలను తీసుకువచ్చారు. డ్రైనేజీ, చెత్త నిర్వహణ సరిగ్గా లేదు. జాతీయ శుభ్రత ర్యాకింగ్స్‌లో అట్టడుగు స్థానానికి తీసుకెళ్లింది. అవినీతి వల్ల మేయర్ కూడా రాజీనామా చేయాల్సి వచ్చింది. డీఎంకే పేదల కోసం పనిచేయదు ఇతరులను కూడా చేయనియ్యదు. తమిళనాడులో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దాదాపు ఆరు లక్షల ఇళ్లు పూర్తయ్యాయి. ఆ కుటుంబాలకు సొంత ఇల్లు వచ్చి గౌరవంతో ఉంటున్నారు. ఇదే సమయంలో మరో మూడు లక్షల ఇళ్లు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయి. డీఎంకే ప్రభుత్వం సర్వేలు చేయకుండా కాలయాపన చేయడమే కారణం. డీఎంకే చిల్లర రాజకీయాల వల్ల పేద కుటుంబాలు ఎందుకు ఇబ్బందులు పడాలి."

## ఖమేనీ హాతం

ఖమేనీ మరణం మధ్యప్రాచ్యంలో పెద్ద రాజకీయ మార్పులకు కారణమవుతుందని భావిస్తున్నారు. ఇరాన్ క్షిపణి ప్రదేశాలపై దాడులు కొనసాగుతాయని అమెరికా కూడా హెచ్చరించింది. ఇప్పటికైనా ఇరాన్ తన దేశాన్ని కాపాడుకోవాలని ట్రంప్ వెల్లడించారు.

## ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా అరాఫీ

ధృవీకరించాయి. ప్రస్తుతం 67 ఏళ్ల వయసున్న అరాఫీ, ఇరాన్ రాజకీయాల్లో అత్యంత శక్తివంతమైన 'గార్డియన్ కౌన్సిల్'లో కీలక సభ్యుడిగా ఉన్నారు. దేశం ఒక సంక్షోభంలో ఉన్నప్పుడు దిశానిర్దేశం చేసేందుకు ఏర్పాటు చేసిన తాత్కాలిక లీడర్‌షిప్ కౌన్సిల్‌కు ఆయనను జ్యూరీ సభ్యుడిగా ఎంపిక చేశారు. కొత్త సుప్రీం లీడర్ ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అరాఫీ ఇరాన్ అత్యున్నత నిర్ణయాధికారిగా కొనసాగనున్నారు.

## విండీస్‌పై విరుచుకుపడిన సంజూ శాంసన్

కారణంగా భారత జట్టు, రికార్డు లక్ష్యాన్ని ఛేదించి.. సెమీస్‌కి అర్హత సాధించింది. కొన్నాళ్లుగా రిజర్వు బెంచ్‌కే పరిమితం అవుతూ వచ్చిన సంజూ శాంసన్, కీలక మ్యాచ్‌లో తన సత్తా చాటి, భారత్‌కి అద్భుత విజయం అప్పగించాడు. ఫామ్‌లో లేని అభిషేక్ శర్మ 11 బంతుల్లో 2 ఫోర్లతో 10 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఇషాన్ కిషన్ 6 బంతుల్లో 2 ఫోర్లతో 10 పరుగులు చేశాడు. 41 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది భారత జట్టు. ఈ సమయంలో సూర్యకుమార్ యాదవ్‌తో కలిసి మూడో వికెట్‌కి 58 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు సంజూ శాంసన్. 16 బంతుల్లో ఓ ఫోర్, ఓ సిక్సర్‌తో 18 పరుగులు చేసిన సూర్యకుమార్ యాదవ్‌ని షమర్ జోసెఫ్ అవుట్ చేశాడు. తిలక్ వర్మ 15 బంతుల్లో 4 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 27 పరుగులు చేశాడు. హార్దిక్ పాండ్యా 14 బంతుల్లో 2 ఫోర్లతో 17 పరుగులు చేశాడు. ఓ వైపు వికెట్లు పడుతున్నా, మరో ఎండ్‌లో కుదురుకుపోయిన సంజూ శాంసన్ 50 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్సర్లతో 97 పరుగులు చేసి మ్యాచ్‌ని ముగించేశాడు. శివమ్ దూబే 2 ఫోర్లు బాదాడు. అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ జట్టు, నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 195 పరుగులు చేసింది. షై హోప్, రోస్టన్ ఛేజ్ కలిసి తొలి వికెట్‌కి 68 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. షై హోప్ 33 బంతుల్లో 3 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 32 పరుగులు చేయగా రోస్టన్ ఛేజ్ 25 బంతుల్లో 5 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 40 పరుగులు చేశాడు. సిమ్రాన్ హెట్మయర్ 12 బంతుల్లో ఓ ఫోర్, 2 సిక్సర్లతో 27 పరుగులు చేశాడు. రూథర్‌ఫర్డ్ 9 బంతుల్లో ఓ సిక్సర్‌తో 14 పరుగులు చేశాడు. రోవ్‌మన్ పావెల్ 19 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 34 పరుగులు చేయగా జాసన్ హోల్డర్ 22 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లతో 37 పరుగులు చేశాడు. భారత బౌలర్లలో జస్ప్రిత్ బుమ్రా 2 వికెట్లు తీయగా హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి చెరో వికెట్ తీశారు. కాగా గురువారం ఇంగ్లాండ్‌తో సెమీస్ ఇండియా తలపడనుంది.